తిరుపతి,విజయవాడలో అంబేద్కర్ విగ్రహాల ఎదుట నిరసన తెలుపుతున్న వామపక్ష నాయకులు

అమిత్ షా రాజీనామా చేయాలి

కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

- రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల వైఖరేంటి?
- వామపక్ష పార్టీల డిమాండ్

ప్రజాశక్తి- యంత్రాంగం

రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో అవమానకర వ్యాఖ్యలు చేసిన హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, లేనిపక్షంలో వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి ఆయనను బర్తరఫ్ చేయాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణలు చెప్పాలని కోరాయి. దేశ సమైక్యతకు, సమగ్రతకు నష్టం కలిగించే విధంగా బిజెపి ప్రభుత్వ విధానాలు ఉన్నాయని విమర్శించాయి. అమిత్ షా రాజీనామా కోరుతూ 30న జాతీయ నిరసన దినంగా వామపక్ష పార్టీలు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్), న్యూ డెమోక్రసీ, ఎస్‌యుసిఐ(సి), ఇతర సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. పలు జిల్లాల్లో కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు నిర్వహించాయి.

విజయవాడలోని అంబేద్కర్ స్మృతివనం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ... రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవీ బాధ్యతలు చేపట్టిన అమిత్ షా రాజ్యాంగ దినోత్సవం రోజునే అంబేద్కర్ పేరు ఉచ్చరించవద్దనడం సిగ్గు చేటన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు ఉగ్రవాద చర్యలు ప్రేరేపించేవిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆ రోజుల్లో గాంధీని భౌతికంగా హత్య చేశారు. ఈ రోజు అంబేద్కర్ ఆశయాలను హత్య చేస్తున్నారని అన్నారు. సనాతన ధర్మం పేరుతో కుల వ్యవస్థకు లేని గౌరవం ఆపాదించేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఛలో విజయవాడకు విశ్వహిందూ పరిషత్ పిలుపునిచ్చిందని, కులాన్ని ఇంట్లో పెట్టుకోవాలని, మతాన్ని బయటకు తేవాలనే నినాదం చేస్తున్నారని తెలిపారు. అంటే రిజర్వేషన్‌లు అడగొద్దని, దళితులపై అత్యాచారాలను, కుల వివక్షను, అంటరాని తనాన్ని ప్రశ్నించకూడదనే వీరి ఉద్దేశమన్నారు. ఇది అణగారిన కులాలను అణగదొక్కడం తప్ప ఇంకొకటి కాదన్నారు. ఇది కేవలం వామపక్షాల సమస్యే కాదని, దేశ ప్రజల సమస్యని, ప్రజలందరూ తమ పోరాటానికి మద్దతునివ్వాలని కోరారు. ఈ వివాదంపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్‌పై నిందలు వేస్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా నిరసనలు కొనసాగుతుంటే రాష్ట్రంలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, ప్రతిపక్షనేత జగన్ ఈ అంశంపై నోరు తెరవకపోవడం శోచనీయమన్నారు. సనాతన ధర్మమంటే అంబేద్కర్‌ని, రాజ్యాంగాన్ని అవమానించడమా? మోడీ నియంతృత్వాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దడమా? అని పవన్‌ను ప్రశ్నించారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ... అంబేద్కర్‌ను కించపరచడంతో బిజెపి నిజస్వరూపం, ఆర్ఎస్ఎస్ ఉద్దేశం ఏమిటో బయటపడిందన్నారు. గత ఎన్నికల్లో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్నే మార్చేస్తామని ప్రకటించారని, ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని కేవలం 240 సీట్లకే పరిమితం చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను కూల్చడమే లక్ష్యంగా బిజెపి పని చేస్తోందని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్రానికి లొంగిపోయి జీ హుజూర్ అంటున్నాయన్నారు. సిపిఎం (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.ప్రసాద్, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర నాయకులు డి.హరినాథ్, ఆర్ఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.జానకిరాములు, ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.కె ఖాదర్ బాషా, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కె.పోలారి తదితరులు ప్రసంగించారు. అమిత్ షా రాజీనామా చేయాలని, లేని పక్షంలో మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల పరిరక్షణకు లౌకిక ప్రజాతంత్రవాదులు నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావులు అధ్యక్షత వహించారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, సిపిఎం నాయకులు జి.నటరాజు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఎల్ఐసి డివిజన్ ప్రధాన కార్యాలయం వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఆందోళనకారుల చేతిలో ఉన్న అమిత్ షా దిష్టిబొమ్మను పోలీసులు లాక్కునే క్రమంలో వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు ఆ దిష్టిబొమ్మను వామపక్ష కార్యకర్తలు ముక్కలు ముక్కలు చేశారు. తగరపువలసలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. అనకాపల్లి నెహ్రూచౌక్ జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన నిరసనలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడారు. అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అల్లూరి జిల్లాలోని రాజవొమ్మంగి, చింతూరు, ఎటపాక మండలం తోటపల్లి, కూనవరం మండలం టేకులబోరు, విఆర్.పురం మండలం రేఖపల్లి తదితర ప్రాంతాల్లోని అంబేద్కర్ విగ్రహాల వద్ద ఆందోళనలు చేపట్టారు. కొయ్యూరులో ఆదివాసీ జెఎసి ఆధ్వర్యాన సదస్సు నిర్వహించారు. గుంటూరు జిల్లా మంగళగిరి అంబేద్కర్ సెంటర్‌లో నిరసనలో తెలిపారు. తాడేపల్లి రూరల్ మండలం వడ్డేశ్వరంలో జాతీయ రహదారి వద్ద నిరసన తెలిపారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని ఎన్ఆర్‌టి సెంటర్‌లో ఆందోళన చేపట్టారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు కొనసాగాయి. నంద్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల సమీపంలోని ప్రధాన రహదారి కూడలిలో నిరసన తెలిపారు. కాకినాడ జిల్లాలో కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలో అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం శ్యామలా సెంటర్‌లో ఆందోళన చేపట్టారు. తిరుపతిలో అంబేద్కర్ విగ్రహం ఎదుట జరిగిన నిరసన, చిత్తూరులో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. బాపట్లలో చేపట్టిన నిరసన ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జల్లి విల్సన్ పాల్గొన్నారు. విజయనగరం కలెక్టరేట్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.నెల్లూరులో గాంధీబొమ్మ సెంటర్ నుంచి విఆర్‌సి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ చేపట్టారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మూలం రమేష్ పాల్గొన్నారు. శ్రీకాకుళం, కడపలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో సిఐటియు కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకూ ప్రదర్శన నిర్వహించారు. ఏలూరు పాత బస్టాండ్ సెంటర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేశారు. అమిత్ షా దిష్టిబొమ్మలను దహనం చేశారు.

ఫిబ్రవరి 1 నుంచి భూ రిజిస్ట్రేషన్ విలువ పెంపు

- రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఫిబ్రవరి ఒకటి నుంచి భూమి రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతాయని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఏయే ప్రాంతాల్లో ఎంతమేర పెంచాల్సి ఉంటుంది? ఏయే ప్రాంతాల్లో తగ్గించాల్సి ఉంటుందనే అంశాలపై జనవరి 15వ తేదీ కల్లా పూర్తిస్థాయి నివేదిక అందించాలని రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ అధికారులను మంత్రి ఆదేశించారు. తాడేపల్లిలోని రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ ఐజి కార్యాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి అనగాని మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేసిన విచ్చలవిడి అప్పుల భారం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని, ఇదే సందర్భంలో రాష్ట్రానికి రెవెన్యూ కూడా అవసరమని అన్నారు. ఎక్కడెక్కడ గ్రోత్ కారిడార్లు ఉన్నాయో, ఎక్కడ భూమి రేట్లు బాగా పెరిగాయో అక్కడ మాత్రమే రిజిస్ట్రేషన్ విలువలు పెంచుతామన్నారు. గత ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విలువల పెంపును ఇష్టానుసారంగా చేసుకుంటూ వెళ్లిందని, ఫలితంగా చాలాచోట్ల భూమి విలువల కంటే రిజిస్ట్రేషన్ విలువలు అధికంగా ఉన్నట్లు తమ పరిశీలనలో వెల్లడైందన్నారు. అటువంటి ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గిస్తామన్నారు. గతేడాదితో పోల్చితే గత ఆరు నెలల్లో ఒక్క సెప్టెంబరు నెలలో తప్ప మిగిలిన అన్ని నెలల్లోనూ అదనపు ఆదాయం వచ్చిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి తాము టార్గెట్‌గా పెట్టుకున్న రూ.9,500 కోట్ల లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. భూ వివాదాలను పూర్తి స్థాయిలో పరిష్కరించేలా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ఇప్పటికి 1.70 లక్షల ఫిర్యాదులు రాగా, అందులో 11 వేల ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించినట్లు మంత్రి తెలిపారు. మీడియా సమావేశంలో రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ ఐజి శేషగిరిబాబు పాల్గొన్నారు.

ఆదాయం కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్

- మార్చిలోగా రూ.10 వేల కోట్లకు కసరత్తు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఆదాయాన్ని పెంచుకునేందుకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగామార్చి నెలాఖరుకు కనీసం పదివేల కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. రిజర్వ్‌బ్యాంకు, కాగ్, అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం అధికారులు వెలువరిస్తున్న గణాంకాలు కూడా ఇదే అభిప్రాయాన్ని కలిగిస్తున్నాయి. సొంత పన్నుల ఆదాయం పడిపోవడం, కేంద్రం నుంచి కూడా నిధుల రాబడి తగ్గిపోవడం వంటి కారణాలతో ఎక్కువగా అప్పులపైనే ఆధారపడాల్సి వస్తోంది. మరోవైపు ఖజానాకు వాస్తవంగా రావాల్సిన ఆదాయం కూడా తగ్గుతోందని ఆర్థికశాఖ అధికారులు అంటున్నారు. దీంతో బకాయిలపై ప్రధానంగా దృష్టి సారించాలని ఆర్థికశాఖ నిర్ణయించింది.రాష్ట్ర ఖజానాకు వాస్తవంగా రావాల్సిన నిధుల్లో ఎక్కువగా అమ్మకపు పన్ను, జిఎస్‌టి, గనులు, విద్యుత్ బకాయిలు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల వంటి శాఖల నుంచే బకాయిలు ఉన్నాయని అధికారులు అంటున్నారు. ఒక్క గనుల శాఖ నుంచే నాలుగు వేల కోట్ల వరకు ఆదాయం రావాల్సి ఉందని ఆర్థికశాఖ అధికారి ఒకరు చెప్పారు. లీజు నిధులే కాకుండా, రాయల్టీ, ఇతర వసూళ్లలో కూడా లోటు కనిపిస్తున్నట్లు చెబుతున్నారు. అందుకే పాత లెక్కలను వెలికితీసి బకాయిలుగా ఉన్న మొత్తాన్ని తిరిగి వసూలు చేయాలని నిర్ణయించినట్లు ఒక అధికారి వెల్లడించారు. ఇదే సమయంలో పెద్ద మొత్తంలో విద్యుత్ బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని, రిజిస్ట్రేషన్ల శాఖలో కూడా ఆదాయం తగ్గిందని చెబుతున్నారు. రిజిస్ట్రేషన్ల శాఖకు రాకుండానే క్షేత్రస్థాయిలోనే ఒప్పందాలు జరిగిపోతున్నాయని, అందుకే ఆదాయానికి భారీగా గండిపడుతోందని గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు.కేంద్రం నుంచి 30 వేల కోట్లు రావాల్సి ఉండగా, కేవలం ఇప్పటివరకు పది వేల కోట్లు మాత్రమే రావడంపైనా ఆర్థికశాఖ దృష్టి సారిస్తోంది. వీటన్నింటిని పరిగణలోకి తీసుకుని కనీసంగా పది వేలకోట్ల రూపాయలను మార్చి లోగా సమకూర్చుకోవాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన ఒక సమీక్షలో కూడా ఇదే దిశా నిర్దేశం చేసినట్లు తెలిసింది.

మారుతి డిజైర్ @ 30 లక్షల అమ్మకాలు

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి తన సెడాన్‌లలో ఒక్కటైన డిజైర్ మోడల్‌లో 30 లక్షల యూనిట్లను విక్రయించినట్లు ఆ కంపెనీ తెలిపింది. ఇది తమకు ప్రధాన మైలురాయి అని ఆ సంస్థ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొంది. తమ కార్ల శ్రేణిలో డిజైర్ ఒక కీలకమైన మోడల్‌గా ఉందని తెలిపింది. తొలిసారి 2008లో దీన్ని ఆవిష్కరించామని పేర్కొంది. 2015 నాటికి 10 లక్షల యూనిట్లను, 2019 నాటికి 20 లక్షల యూనిట్లను విక్రయించినట్లు పేర్కొంది. 17 ఏళ్లలో 48 దేశాలకు 2.60 లక్షల యూనిట్ల పైగా ఎగుమతి చేసినట్లు వెల్లడించింది.

గ్రీవెన్స్ నిర్వహించిన మంత్రి వాసంశెట్టి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ టిడిపి కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, టిటిడి బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్‌లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వైసిపి హయాంలో విశాఖ మహా ప్రాంత అభివృద్ధి సంస్థ (విఎంఆర్‌డిఎ) బృహత్తర ప్రణాళికలో అనేక అవకతవకలు జరిగాయని భీమిలికి చెందిన మాధవ రవికుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీని వెనుక విజయసాయిరెడ్డి, ఆయన అనుచరుల హస్తం ఉందని, విచారణ చేపడితే అక్రమాలు బయటపడతాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు పెంచినట్లే తమకూ పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని సెర్ప్ రిటైర్డ్ ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు.

పింఛన్లను సరళీకరించాం

- ఎప్పటికప్పుడు వితంతువులకు మంజూరు
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద అందించే సామాజిక భద్రత పింఛన్లు ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సరళీకృతం చేసిందని రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే పింఛన్ తీసుకుంటున్న భర్త చనిపోతే వెంటనే భార్యకు ఏ నెలకు ఆ నెల పింఛన్ ఇచ్చే విధానాన్ని అమల్లోకి తెచ్చామన్నారు. వీరందరినీ స్పౌజ్ క్యాటగిరీగా గుర్తిస్తూ కొత్తగా 5,402మంది పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ఆరేడు నెలలకొకసారి కొత్తగా పింఛన్లు మంజూరు చేసే ధోరణికి స్వస్తి పలికామన్నారు. సిఎం చంద్రబాబు గత నెల 1న శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా స్పౌజ్ కేటగిరి కింద ఎప్పటికప్పుడు వితంతువులకు పింఛన్ మంజూరు చేస్తామని ప్రకటించారన్నారు. స్పౌజ్ కేటగిరిలో పింఛన్ మంజూరు చేసిన వారందరికీ డిసెంబరు31న రూ.4వేల చొప్పున పింఛన్ మంజూరు చేస్తున్నామన్నారు. గత మూడు నెలల వ్యవధిలో వివిధ రకాల కారణాలతో పింఛన్ తీసుకోని 50 వేలమందికి సైతం బకాయిలతో సహా అందించను న్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. వీరికి రెండు, మూడు నెలల మొత్తాన్ని కలిపి డిసెంబరు 31న పంపిణీ చేస్తామన్నారు.

అమెజాన్ కొత్త ఏడాది ఆఫర్లు

బెంగళూరు : వచ్చే కొత్త ఏడాదిలో ఇంటిని మెరుగుపర్చుకోవడం కోసం ప్రత్యేకంగా హోమ్ సాపింగ్ స్ప్రీ ఆఫర్లను అందిస్తున్నట్లు అమెజాన్ ఇండియా తెలిపింది. 2025 జనవరి 3 నుంచి 7 వరకు నిర్వహించనున్న ఈ సేల్‌లో ప్రత్యేక కూపన్లు సహా క్యాష్‌బ్యాక్‌ను పొందవచ్చని పేర్కొంది. ఓరియెంట్, హావెల్స్, బాష్, లైఫ్ లాంగ్ తదితర ఎన్నో ప్రముఖ బ్రాండ్స్ నుండి బెస్ట్ సెల్లర్స్ పైన ఉత్తేజభరితమైన డీల్స్ ఆనందించవచ్చని పేర్కొంది. వాటర్ హీటర్లు, కిచెన్ ఉపకరణాలు, ఫర్నీచర్‌పై ఆకర్షణీయ ఆఫర్లు అందుబాటులో ఉంటాయని తెలిపింది.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
IDFC FIRST Bank
(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది) సిఐఎన్ నం.: L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం: కెఆర్ఎం టవర్స్, 7వ అంతస్తు, హ్యారింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031. టెలి: +91 44 4564 4000 ఫ్యాక్స్: +91 44 4564 4022.

అనుబంధం-IV-A [రూల్ 8 (6) మరియు 9(1) కు నిబంధన చూచుట] స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1)కు నిబంధనతో చదువుతూ, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసు ఇవ్వడమేమనగా కాలం (ii) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని కాలం (iii) ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా పేర్కొనబడిన దీని అధీకృత అధికారి ద్వారా స్వాధీనపరచుకొని, కాలం (i) ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది) కి బకాయి ఉన్న రుణగ్రహీత(లు) మరియు సహ రుణగ్రహీత(లు) నుండి బకాయి మొత్తం తిరిగి రాబట్టుకునేందుకు "ఏది ఎక్కడ ఉందో" "ఆ పద్ధతి ప్రకారం" మరియు "ఏది ఏమైనా ఆ పద్ధతి ప్రకారంగా" 23 ఫిబ్రవరి, 2024న విక్రయించడం జరుగుతుంది.
అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నియమముల కొరకు, దయచేసి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ అందించిన వెబ్‌సైట్ లింకును www.idfcfirstbank.com చూడగలరు.

క్ర సం.	(i) డిమాండ్ నోటీసు మొత్తం	(ii) ఒప్పందం ఐడి	(iii) రుణగ్రహీత(లు) మరియు సహ రుణగ్రహీత(లు) మరియు హామీదారులు	(v) రిజర్వు ధర మొత్తం	(vi) ఇఎమ్‌డి మొత్తం	(vii) వేలం తేది మరియు మొత్తం	(viii) ఇఎమ్‌డి వేలం తేది మరియు సమయం	(ix) ఆస్తి తనిఖీ తేది	(x) అధీకృత అధికారి పేరు మరియు మొబైల్ నంబరు
1	రూ. 11875858.89/- డిమాండ్ నోటీసు తేది : 11-ఏప్రిల్-2021	18139435 & 3197434	మెసెర్స్. జోత్స్న ట్రాన్స్‌పోర్ట్, నెక్కంటి భవాని మరియు నెక్కంటి కిరణ్ ప్రకాశ్	INR 15119946.00/-	INR 1511994.60/-	18-Jan-2025 11.00 AM to 1.00 PM	17-Jan-2025 10.00 AM to 5.00 PM	10-Jan-2025 10:00 AM To 4:00 PM	పేరు : పొన్నమండ తాతరాజు, సంప్రదించాల్సిన నం.: 9177050538, పేరు : ఎన్.రాజేందర్, సంప్రదించాల్సిన నం. -8093772119

తనఖా ఆస్తి చిరునామా : ఆస్తి-1 : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి మరియు మధురవాడ రిజిస్ట్రేషన్ ఉపజిల్లా, మధురవాడ గ్రామం యొక్క ఎస్.నం.లు. 370 మరియు 371/1 ద్వారా కవర్‌చేయబడిన, ఎల్.పి.నం.16/2011 లో మధురవాడ ప్లాట్ నం.109 లో ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ లే అవుట్ కొలిచే పరిధి 311.11 చ.గ.లు. లేదా 260.09 చ.మీ.లు. ఉత్తరం : 40.0 అ.లు. లేదా 12.19 మీ.లు., దక్షిణం : 40.0 అ.లు. లేదా 12.19 మీ.లు., తూర్పు : 70.0 అ.లు. లేదా 21.34 మీ.లు. మరియు పడమర : 70.0 అ.లు. లేదా 21.34 మీ.లు. మరియు హద్దులు : ఉత్తరం : ప్రైవేట్ స్థలం, దక్షిణం : డ్రైన్ మరియు 40 అ.లు. వెడల్పు రోడ్డు, తూర్పు : ప్లాట్ నం.110 మరియు పడమర : ప్లాట్ నం.108.
ఆస్తి-2 : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మరియు మధురవాడ రిజిస్ట్రేషన్ ఉపజిల్లా పరిధిలోని మధురవాడ గ్రామం యొక్క ఎస్.నం.లు. 370 మరియు 371/1 ద్వారా కవర్‌చేయబడిన ఎల్.పి.నం.16/2011 లోని మధురవాడ యొక్క ప్లాట్ నం.108 లో ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ లే అవుట్ కొలిచే పరిధి 311.11 చ.గ.లు. లేదా 260.09 చ.మీ.లు. మరియు హద్దులు : ఉత్తరం : ప్రైవేట్ స్థలం, దక్షిణం : డ్రైన్ మరియు 40 అ.లు. వెడల్పు రోడ్డు, తూర్పు : ప్లాట్ నం.109 మరియు పడమర : ప్లాట్ నం.107

నిరాకరణ : పేర్కొన్న నోటీసు స్థిరాస్తిని విక్రయించడం కొరకు మాత్రమే జారీ చేయబడిందని మరియు ప్రస్తుత స్థిరాస్తి వద్ద చరాస్తులు ఏవైనా ఉంటే, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కి విక్రయించే హక్కులు లేదని దయచేసి గమనించగలరు.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)
తేది : 31.12.2024

Arcil
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.
వివిధ ఆర్సిల్ ట్రస్ట్‌ల ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తూ
ఆర్సిల్ ఆఫీసు: ది రూబీ, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్) ముంబయి-400 028.
బ్రాంచి ఆఫీసు : 207, భువన టవర్స్, ఎస్.డి.రోడ్, ప్యాట్నీ సికింద్రాబాద్-03. వెబ్‌సైట్: https://auction.arcil.co.in,, సిఐఎన్: U65999MH2002PLC134884

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 002 యొక్క రూల్స్ 6,8&9తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సార్ఫసీ యాక్ట్) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఆన్ లైన్ ఇ-వేలం ద్వారా అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు / హామీదారులు/ తాకట్టుదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, కు తాకట్టు/ చార్జ్‌చేయబడినవి, దీని సామర్థ్యం మేరకు వివిధ ట్రస్టీలు ("ఆర్సిల్") యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తూ, (రిజిస్టర్డు అసైన్‌మెంట్ అగ్రిమెంట్స్ ఆధారంగా అసైన్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్‌ను అనుసరించి), ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్స్ 6,8&9తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") యొక్క నియమాలలో దిగువ వివరించినట్లుగా తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులు మొ॥వాటితోసహా బకాయిల రికవరీ కొరకు, ఆన్‌లైన్ ఇ-వేలం విధానం ద్వారా **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతాయి.

క్ర సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు/తాకట్టుదారుల పేరు	ఎల్ఎఎన్ నం. & సెల్లింగ్ బ్యాంక్	ట్రస్ట్‌పేరు	సార్ఫసీ నోటీసు తేది: 18.10.2017 ప్రకారం బకాయి మొత్తాలు	స్వాధీనతా విధానం & తేది	పరిశీలన తేది	ఆస్తిరకం& విస్తీర్ణం	ధరావత్తు (ఇఎండి) & బిడ్ దాఖలుచేయుట కొరకు చివరి తేది	రిజర్వుధర	వేలం తేది& సమయం
1.	శ్రీ కొండల్ రావు కోడి & శ్రీ సునీల్ కుమార్ కోడి,	SHLHVIZG 0000142	ఆర్సిల్-రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో -045-బి-ట్రస్ట్ ("ఆర్సిల్")	18.10.2017 నాటికి రూ.5,18,121/- (రూపాయలు ఐదు లక్షల పద్దెనిమిది వేల నూటా ఇరువై ఒకటి మాత్రమే) + 19.10.2017 నుండి దానిపై లెక్కించిన తదుపరి వడ్డీ + లీగల్ వ్యయాలు.	02.03.2024న భౌతిక స్వాధీనం	అభ్యర్థనపై ఏర్పాటు చేయుదురు	ఇండిపెండెంట్ హౌస్ ఫ్రీ హోల్డ్	రూ.1,01,300/- (రూపాయలు ఒక లక్ష ఒక వెయ్యి మూడు వందలు మాత్రమే) అదే రోజు వేలంకు ముందు 06.02.2025న ఉ॥ 10గం.లు. బిడ్ పెంపుదలు: బిడ్ పత్రంలో పేర్కొన్నట్లు.	రూ. 10,13,000/- (రూపాయలు పది లక్షల పదమూడు వేలు మాత్రమే)	06.02.2025 న మ॥ 12.00గం.లకు

వేలంవేయబడు సెక్యూర్డ్ అసెట్ వివరణ: **ఆస్తి యజమానిచేత:** ఎస్ఆర్‌ఓ కోటౌరట్ల పరిధుల్లో విశాఖపట్నం జిల్లా, కోటౌరట్ల గ్రామం& మండలం, రత్నాలపాలెం యొక్క 11వ వార్డు వద్దగల సర్వే నం.332-2 లో 248.5చ.గ.లు లేదా 207.77చ.మీ.ల గ్రౌండ్ విస్తీర్ణంగలిగిన ఆర్‌సిసి ఇంటి నం. 10690 మరియు **సరిహద్దులు: తూర్పు:** కాకర రాంబాబు యొక్క ఖాళీ స్థలము, **పడమర:** రోడ్డు, **దక్షిణం:** ఆర్& బి రోడ్, ఏదైతే నర్సీపట్నం & రేవు పోలవరంకు పోవు రోడ్డు. **ఉత్తరం:** ఇల్లు & వంగలపూడి పరిదేశమ్మ ఖాళీ స్థలము.

ఆర్సిల్‌కు తెలిసిన పెండింగ్ లిటిగేషన్స్:	నిల్	ఆర్సిల్‌కు తెలిసిన భారాలు/ బకాయిలు :	నిల్
బిడ్ దాఖలుచేయుట కొరకు చివరి తేది:	అదేరోజు వేలంకు ముందు 2గం.లు	బిడ్ పెంపుదల మొత్తం :	బిడ్ డాక్యుమెంట్‌లో పేర్కొన్న విధంగా
డిమాండ్ డ్రాఫ్ట్:	ఆర్సిల్-రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో-045-బి-ట్రస్ట్ ("ఆర్సిల్")	వద్ద చెల్లింపు : హైదరాబాద్	
ఆర్‌టిజిఎస్ వివరాలు:	ఆర్సిల్-రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో-045-బి-ట్రస్ట్, ట్రస్ట్ అకౌంట్: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: గ్రౌండ్ ఫ్లోర్, ఎక్స్‌ప్రెస్ టవర్స్, నారిమన్ పాయింట్, ముంబయి, మహారాష్ట్ర 400021, IFSC Code :HDFC0000291, కరెంట్ అకౌంట్ నం. 57500000334762.		
సంప్రదించాల్సిన వ్యక్తి పేరు& నంబరు:	మహేశ్ బంగేరా: 9004173256, బి. ఉపేందర్: 9642495111.		

నియమాలు& షరతులు:
1. వేలం అమ్మకం అనునది బిడ్ పత్రం యొక్క నియమాలు& నిబంధనలు ప్రకారం మరియు అందు ఇవ్వబడిన విధానం ప్రకారం మరియు వెబ్‌సైట్: **https://auction.arcil.co.in** ద్వారా ఇ-వేలం ద్వారా నిర్వహించబడుతుంది.
2. అధీకృత అధికారి ఏవేని ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ ప్రాబ్లమ్స్, సిస్టమ్ క్రాష్ డౌన్, పవర్ ఫెయిలుయర్ మొ॥వాటికి బాధ్యులు కారు.
3. వేలం యొక్క ఏదేని స్థితిలో ఏఓ ఏదేని కారణంచూపకుంగా మరియు ఏదేని ముందస్తు నోటీసు ఇవ్వకుండా బిడ్/ఆఫర్‌ను ఆమోదించు/తిరస్కరించు/ఆధునీకరించు/వేలంను రద్దుచేయు లేదా వాయిదావేయు అధికారాలు కలిగియుంటారు.
4. గెలుపొందిన కొనుగోలుదారు/బిడ్డరు ఏవేని చట్టబద్ధ బకాయిలు, పన్నులు, చెల్లించాల్సిన ఫీజులు, కొనుగోలు పరగణించుటకు వర్తించబడు జిఎస్‌టి, రిజిస్ట్రేషన్ ఫీజులు, మొ॥నవి సెక్యూర్డ్ అసెట్ కన్వెయ్డ్/అతని/ఆమె పేరున డెలివర్‌చేయుటకు వర్తించునట్లు న్యాయపరంగా చెల్లించవలసి ఉంటుందని కోరబడుచున్నది.
5. ఆసక్తిగల బిడ్డరుదారు వారి బిడ్ దాఖలుచేయుటకు ముందే చట్టబద్ధ బకాయిలుతోసహా సెక్యూర్డ్ అసెట్స్‌కు సంబంధించిన క్లెయిలు/హక్కులు/బకాయిలు మరియు సెక్యూర్డ్ అసెట్ యొక్క టైటిల్, రుణభారాలకు సంబంధించిన డెలిగెన్స్‌పట్ల వారి స్వంతంత్ర విచారణ జరుపుకోవలెను. ఈ వేలం ప్రకటన ఏదేని హామీ కాని మరియు భరోసాకాని లేదా ఏదేని ప్రాతినిధ్యంకాని ఆర్సిల్ ఇవ్వదు. ఆర్సిల్ యొక్క అధీకృత అధికారి, ఏదేని థర్డ్ పార్టీ క్లెయిలు/హక్కులు/బకాయిలు కొరకు ఏ రూపంలోనూ బాధ్యులుకారు.
6. దినపత్రికలో ప్రచురించబడిన వేలం ప్రకటనలో చూపిన వివరాలు క్రింది సంతకందారుకు తెలిసినంత వరకు చూపారు. అయితే, క్రింది సంతకందారు ఏవేని లోపాలు, తప్పుఒప్పులు కొరకు బాధ్యులుకారు.
7. రుణగ్రహీత/ హామీదారులు/ తాకట్టుదారులు సదరు బకాయిలను చెల్లించాల్సిన వారు, దీనిని పై పేర్కొన్న వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి, ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8&9 క్రింద అమ్మకపు ప్రకటనగా భావించగలరు.
8. ఈ సందర్భంలో ఏదేని కారణంచేత వేలం షెడ్యూలు విఫలమైనచో, చట్టం మరియు రూల్స్ యొక్క రూల్ 8(5) యొక్క నియమాల క్రింద ఏదేని విధానం ద్వారా సెక్యూర్డ్ అసెట్ విక్రయించుటకు ఆర్సిల్ అధికారాలు కలిగియుంటాయి.

తేది: 31.12.2024
ప్రదేశం: విశాఖపట్నం.
సం/- అధీకృత అధికారి,
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

भारतीय वायु सेना ఇండియన్ ఎయిర్ ఫోర్స్
అగ్నివీర్వాయుగా ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో చేరండి

అగ్నిపథ్ స్కీమ్ కింద 01/2026న అగ్నివీర్వాయు ఇంటేక్ కోసం ఎంపిక పరీక్ష కోసం అవివాహిత భారతీయ పురుషుడు మరియు స్త్రీ అభ్యర్థుల నుండి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తుంది.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తేదీలు: 07 జనవరి 2025న 1100గం నుండి 27 జనవరి 2025న 2300గం వరకు.
ఆన్‌లైన్ పరీక్ష తేదీలు: 22 మార్చి 2025 నుండి
రిజిస్ట్రేషన్ కోసం వెబ్ పోర్టల్: https://agnipathvayu.cdac.in
పుట్టిన తేదీ బ్లాక్ : 01 జనవరి, 2005 మరియు 01 జూలై, 2008 మధ్య జన్మించారు (రెండు తేదీలతో కలుపుకొని)

విద్యా అర్హత:
(ఎ) సైన్స్ సబ్జెక్టులు
అభ్యర్థులు గణితం, భౌతిక శాస్త్రంతో ఇంటర్మీడియట్/10+2/ తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. మరియు కనీసం 50% మార్కులతో కేంద్రం, రాష్ట్రం మరియు యుటి ద్వారా గుర్తించబడిన విద్యా బోర్డుల నుండి ఇంగ్లీష్ మొత్తం మరియు ఆంగ్లంలో 50% మార్కులు.
లేదా
ఇంజనీరింగ్‌లో మూడేళ్ల డిప్లొమా కోర్సు ఉత్తీర్ణత (మెకానికల్ / ఎలక్ట్రికల్ / ఎలక్ట్రానిక్స్ / ఆటోమొబైల్ / కంప్యూటర్ సైన్స్ / ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ / ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) సెంట్రల్, స్టేట్ మరియు యుటి నుండి డిప్లొమా కోర్సులో (లేదా ఇంటర్మీడియట్/మెట్రిక్యులేషన్‌లో, డిప్లొమా కోర్సులో ఇంగ్లీష్ సబ్జెక్ట్ కాకపోతే) మొత్తం 50% మార్కులతో మరియు ఆంగ్లంలో 50% మార్కులతో గుర్తింపు పొందిన పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్.
లేదా
నాన్-వొకేషనల్ సబ్జెక్ట్‌తో రెండేళ్ల వొకేషనల్ కోర్సు ఉత్తీర్ణత. కేంద్ర, రాష్ట్ర మరియు యుటిలచే గుర్తించబడిన విద్యా బోర్డుల నుండి భౌతికశాస్త్రం మరియు గణితం మొత్తం 50% మార్కులతో మరియు ఒకేషనల్ కోర్సులో ఆంగ్లంలో 50% మార్కులతో (లేదా ఇంటర్మీడియట్ / మెట్రిక్యులేషన్‌లో, ఒకేషనల్ కోర్సులో ఇంగ్లీష్ సబ్జెక్ట్ కాకపోతే).
(బి) సైన్స్ సబ్జెక్టులు కాకుండా
సెంట్రల్, స్టేట్ మరియు యుటి ద్వారా గుర్తించబడిన ఎడ్యుకేషన్ బోర్డుల నుండి ఏదైనా స్ట్రీమ్/సబ్జెక్ట్‌లలో ఇంటర్మీడియట్ / 10౦2/ తత్సమాన పరీక్షలో కనీసం 50% మార్కులతో మరియు ఆంగ్లంలో 50% మార్కులతో ఉత్తీర్ణత.
లేదా
సెంట్రల్, స్టేట్ మరియు యుటి ద్వారా గుర్తించబడిన విద్యా బోర్డుల నుండి రెండు సంవత్సరాల వృత్తి విద్యా కోర్సులో కనీసం 50% మార్కులతో మొత్తంలో మరియు 50% మార్కులతో ఒకేషనల్ కోర్సులో (లేదా ఇంటర్మీడియట్/లో) ఉత్తీర్ణత. మెట్రిక్యులేషన్ ఉంటే ఇంగ్లీష్ ఒక సబ్జెక్ట్ ఇన్‌వొకేషనల్ కోర్స్ కాదు).

గమనిక 1: అభ్యర్థులు సైన్స్ సబ్జెక్ట్‌ల పరీక్షకు అర్హులు (ఇంటర్మీడియట్/ 10+2/మూడుతో సహా ఇంజనీరింగ్‌లో సంవత్సరాల డిప్లొమా కోర్సు లేదా వృత్తియేతర సబ్జెక్టులతో రెండేళ్ల వృత్తి విద్యా కోర్సు ఫిజిక్స్ మరియు మ్యాథ్స్) సైన్స్ సబ్జెక్ట్‌లకు కాకుండా ఇతర వాటికి కూడా అర్హులు మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఫారమ్‌ను నింపేటప్పుడు ఒకే సిట్టింగ్‌లో సైన్స్ సబ్జెక్ట్‌లు మరియు అదర్ కాకుండా సైన్స్ సబ్జెక్ట్‌లు రెండింటిలోనూ హాజరయ్యే అవకాశం ఇవ్వబడుతుంది.

రిజిస్ట్రేషన్ & పరీక్ష రుసుము: రూ.550/- మరియు జిఎస్టీ

ప్రవేశ స్థాయి అర్హత, వైద్య ప్రమాణాలు, నిబంధనలు & షరతులు, ఆన్‌లైన్ దరఖాస్తులను పూరించడానికి మరియు అగ్నివీర్వాయు ఇంటేక్ 01/ 2026 కి నమోదు చేయడానికి సూచనలపై వివరణాత్మక సమాచారం కోసం https://agnipathvayu.cdac.in కు లాగాన్ అవ్వండి.

సమాచారం మరియు దరఖాస్తు నమోదు కోసం క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి

CBC 10803/11/0010/2425